శ్రీ రామచంద్ర మిషన్®

సభ్యులకు మాత్రమే

జులై 2013

సంపుటి 6 సంచిక 4

ECHOES

INDIA










# మాస్టర్‌గారి సమాచారము

## మే 2013

పూజ్య బాబూజీ మహారాజ్‌గారి జన్మదిన ఉత్సవాలు ముగిసిన తరువాత మాస్టర్ పూర్తిగా అలసిపోయారు. ఆయన బాగా అలసి పోయి, చాలా సేపు విశ్రమించేవారు. ఉత్సవాలు ముగిసేవరకూ తమ సంకల్పశక్తిని వినియోగించి వారు ఎలా ముందుకు సాగారో ప్రత్యక్షంగా చూడగలిగాము. ఆ తరువాత ఆయన అలసి పోయి వడలిపోవడాన్ని చూడగలిగాము. ఆయన, తనకివ్వబడుతున్న వైద్య ఉపచారాలవల్లా, తీసుకొంటున్న మందులవల్లా చాలా అలసిపోయి నిద్రాస్థితిలో ఉన్నట్టుగా కనిపించేవారు. ఒక్కోరోజు ఆయన బాగా ఉత్సాహంగా కూడా ఉండేవారు. ఎప్పుడు ఉత్సాహంగా ఉంటారో ఎప్పుడు తీవ్రమైన అలసటతో ఉంటారో చెప్పలేని పరిస్థితి ఉండేది. వారు పడుతున్న బాధను ప్రత్యక్షంగా చూస్తూ నిశ్శబ్దంగా ప్రార్థించడంతప్ప ఏమీ చేయలేని ఆ సమయం ఎంతో బాధాకరంగా ఉండేది.

మే మొదటివారానికి మాస్టర్‌గారికి ఇస్తున్న రేడియేషన్ వైద్యం ముగిసింది. వారి నొప్పి తగ్గినప్పటికీ, నొప్పి తప్పించే మందులూ, ఇతర మందులూ తీసుకొనేవారు. వారు నడవకూడదన్న డాక్టర్ల సలహా వల్ల ఆయన తమ చక్రాల కుర్చీలో తిరిగేవారు. అవసరమైనప్పుడు మాత్రమే వారు వాకర్‌ని వాడుతూ నడవవచ్చని వైద్యులు సలహా ఇచ్చారు. ఇది వారి కదలికల వేగాన్ని తగ్గించివేసినప్పటికీ, వారు ఈ కొత్త పరిస్థితులను అనుకూలంగా చేసుకొని, చక్రాల కుర్చీలో తమదైన చిరునవ్వు వెదజల్లుతూ తిరగేవారు. సత్సంగ్ నిర్వహించడానికి ధ్యానమందిరానికి ఆయన వచ్చిన కొద్ది సమయాల్లో, ఆయన ఉత్సాహంతో ప్రకాశిస్తూ, తమ చక్రాల కుర్చీలో హాల్ స్టేజ్ మీద ఉండేవారు. మే 12, 2013, ఆదివారంనాడు, మాస్టర్ మెడిటేషన్ హాల్‌కు వచ్చి గంటకు పైగా సత్సంగ్ నిర్వహించారు.

చాలా సాయంత్రాలు మాస్టర్ బయటకు వచ్చి కాటేజ్ ముందు ఒక గంట పాటు కూర్చునేవారు. చాలామంది అభ్యాసీలకు ఈ సమయంలో అయనను కలిసే అవకాశం ఏర్పడింది. మాస్టర్‌తో స్వయంగా మాట్లాడలేక పోయినా వారితో పాటుగా నిశ్శబ్దంగా కూర్చుని ఉండే అవకాశం ఉండేది. మాస్టర్ గారు కూడా నిశ్శబ్దంగానే ఉన్నా, ఒక్కోసారి అందరితో మాట్లాడేవారు. మాస్టర్‌గారు బయటకు వచ్చి కూర్చున్నప్పుడు అక్కడ బయట ఉన్న పెద్ద చెట్ల పై ఉండే పక్షులు సంతోషంతో చేసే కిలకిలారవాలతో ఆ ప్రాంతం నిండిపోయేది.

మే నెల మధ్య వరకూ మాస్టర్‌గారి వైద్యోపచారాలు కొనసాగాయి. ఆయన ఏదైనా ఔషధం తీసుకున్న వెంటనే అది ఆయనకు సరిపడక దాని ప్రభావం వల్ల నిస్సత్తువతో ఉండేవారు. గమనించవలసిన ఒక ముఖ్య విషయం ఏమిటంటే, ఆయన ఏదైనా పని చేయాల్సి వచ్చినప్పుడు, ఎంతటి నొప్పి, బాధలు ఉన్నప్పటికీ, అవేవీ కనపడేవి










కాదు. ఆయన ఆ పనిని పూర్తి చేసి ముగించిన తరువాత మళ్ళీ ఆ నొప్పి, ఆయన పడుతున్న బాధ కనపడేది. ఈ సారి మళ్ళీ ట్రీట్‌మెంట్ అయిన తరువాతి పది రోజులూ, మాస్టర్ బాగా అలసి పోయారు. రోజులో చాలా సమయంపాటు విశ్రాంతి తిసుకోవాల్సి వచ్చింది. నెలాఖరులో, ఆయన ఇంకా నొప్పితో ఉండడంతో యం ఆర్ ఐ స్కాన్ చేయాలని నిశ్చయించారు. స్కాన్ లో అంతా సక్రమంగా ఉన్నదని తెలిసాక మాస్టర్, వారి వైద్యులకు ఒక భారం తగ్గిపోయింది.

ఒక మీట నొక్కితే పైకి క్రిందకు అయ్యే క్రొత్త ఎలక్ట్రానిక్ కుర్చీ మాస్టర్‌గారి కోసం తెప్పించబడింది. ఆయన తమ క్రొత్త కుర్చీలో కూర్చుని ఆ మీటను నొక్కి కుర్చీని పైకి క్రిందకు చేస్తూ ఒక చిన్నపిల్లవానిలా ఉల్లాస పడ్డారు.

నెలాఖరు సమయానికి మాస్టర్‌గారి ఆరోగ్యం కుదుటపడి వృద్ధి కాసాగింది. తమ ఆరోగ్యం చక్కబడడం మొదలైన వెంటనే ఆయన తమ ముఖ్యమైన పనిని మళ్ళీ కొనసాగిస్తూ ప్రిఫెక్ట్ సిట్టింగ్‌లు ఇవ్వడం మొదలుపెట్టారు. దాదాపు అన్ని రోజులూ, ఉదయాన్నే ప్రిపెక్ట్ సిట్టింగ్ ఇచ్చి, బ్రేక్‌ఫాస్ట్ అయిన తరువాత ఒక వ్యక్తిగత సిట్టింగ్ లేదా అభ్యాసీల గ్రూప్‌కు సత్సంగ్ ఇచ్చేవారు.

ఒక నాటి సాయంత్రం కాటేజ్ ఆవరణలో సో॥ గురుప్రీత్ సింగ్ భజనగీతాలు పాడారు. మాస్టర్ గారు తమ ఆఫీస్‌లోనే కూర్చుని ఉండగా ఆవరణలో అభ్యాసీలు కూర్చున్నారు. కొన్ని గీతాల తరువాత మాస్టర్ అలసి పోయి సో॥ గురుప్రీత్‌ను కార్యక్రమం కొనసాగించమని, వెళ్ళి పడుకొని విశ్రాంతి తీసుకొన్నారు.

మంగళవారం మే 28 నాడు సో॥ పి.ఆర్.కృష్ణ తమ యాభైఆరవ జన్మదినం జరుపుకొన్నారు. మాస్టర్ అతనికి శుభాకాంక్షలు తెలిపి, ఆశీర్వదించి, గదిలోఉన్న అందరికీ ప్రసాదాన్ని పంచారు. ఆ సాయంత్రం వర్షం పడి చెన్నై చల్లబడడం, వేడి రోజుల వేసవి కాలం ముగుస్తోందన్న సంకేతం ఇచ్చింది.

మాస్టర్‌గారి సరిక్రొత్త దినచర్యలో, ప్రొద్దున పూట కాటేజ్ ముందు కూర్చోవడం ఒక భాగమైంది. ఆయన ఉదయం ఐదు గంటలకే మేల్కొని, ఐదున్నరకల్లా బయటకు వచ్చేవారు. మళ్ళీ ఆరుంబావుకు లోపలికి వెళ్ళే సమయానికి క్రొత్తగా ప్రిఫెక్ట్ కాబోతున్న అభ్యాసీ వచ్చి ఉండేవారు. మాస్టర్ అతనికి ప్రిఫెక్ట్ సిట్టింగ్ ప్రారంభించేవారు. వాతావరణం చల్లబడుతూండడంతో ఇలా తరచూ జరిగేది. మొత్తంమీద మాస్టర్‌గారి ఆరోగ్యం వృద్ధి అవుతోంది: ఆయన కదలి తిరగనారంభించారు, మళ్ళీ వారి సాధారణ దినచర్య ఆరంభమయ్యింది. .





## జూన్ 2013

ఆరోగ్యం మెరుగుపడడంతో, మాస్టర్‌గారు అన్ని ప్రిఫెక్ట్ సిట్టింగ్‌లూ తామే ఇవ్వడం మొదలుపెట్టారు. జూన్ ఒకటవ తేదీన ఒక అభ్యాసి, అమెరికాలో తయారుచేయబడ్డ మొట్టమొదటి రైలు బండి నమూనాను మాస్టర్‌గారికి బహుమతిగా ఇచ్చారు. దాని పరిపూర్ణత మాస్టర్‌గారిని ఎంతగానో ఆకట్టుకొంది; వారి సంతోషం అక్కడ ఉన్నవారందరి పైనా విరజిమ్మింది. ఆ నమూనాను వారు ఎంతో జాగ్రత్తగా పరికిస్తూ, కాస్త పెద్దగా ఉన్నప్పటికీ, తమ షోకేస్‌లో పెట్టారు.

### ఒమేగా స్కూల్ విద్యార్థుల సెమినార్లు

జూన్ మొదటి రెండు వారాలలో రెండు వేరువేరు సెమినార్లు ఒమేగా స్కూల్ పూర్వ విద్యార్థులకోసం రెండు విడతల్లో నిర్వహించబడ్డాయి. ఈ సెమినార్లను నిర్వహించబోయే సమన్వయకర్తలు మాస్టర్‌గారిని కలసి సెమినార్ల నిర్వహణ గురించి చర్చించి, తమకున్న సందేహాలను నివృత్తి చేసుకొన్నారు

మాస్టర్‌గారు, సాయంత్రం సమయంలో తమ వాకర్‌ను వాడుతూ కాటేజ్ ప్రవేశద్వారంవరకూ వచ్చి, ఆరుబయట తమ వీల్‌చెయిర్‌లో కూర్చొనేవారు. ఇది ఆయనకు కాస్త వ్యాయామాన్నీ, తాజా గాలిని ఇవ్వడంతోబాటు అభ్యాసీలను కలిసే అవకాశాన్ని ఇచ్చింది. ఈ అవకాశంకోసం ఆయన ఎంతగానో ఎదురు చూసేవారు.


మాస్టర్‌గారు, జూన్ రెండవ తేదీ, ఆదివారం నాడు మెడిటేషన్ హాల్‌లో గంటపాటు సత్సంగ్ నిర్వహించారు. ఆ తరువాత ఆయన తమ కాటేజ్‌కు తిరిగి వెళ్ళారు. ఆయన ఆ ముందు రోజు సాయంత్రంపూట, ఆ రోజు ఉదయాన చాలామంది అభ్యాసీలను కలవడంవల్ల కాటేజ్‌లో ఎక్కువమంది లేరు. అభ్యాసీల హృదయాలు సంతుష్టతతో నిండి ఉండడం గ్రాహ్యమైంది. అందరూ సంతోషంగా తృప్తి నిండిన హృదయాలతో ఉన్నారు. మాస్టర్ అందరి హృదయాలనూ తమతో నింపివేసి సంతుష్ట పరచిన అనుభూతి ఉండింది. "సంతోషం సంతుష్టతను ఇవ్వదు, కాని సంతుష్టత ఫలితం సంతోషం" అని మాస్టర్ అన్నారు. చాలా వారాల తరువాత తాను బయటకు వచ్చి సత్సంగ్ నిర్వహించడంతో మాస్టర్‌గారు చాలా సంతోషంగా ఉండడం అందరికీ కనిపించింది.

మాస్టర్‌గారు తమ ఆఫీస్‌లో, ఒక చిన్న అభ్యాసీల సమూహంతో ఉల్లాసంగా సమయం గడిపారు. సరదాగా మొదలైన విషయాన్ని ఆయన ఒక చర్చ లాగా మార్చివేసారు. ఆ చర్చలోని అంశాలు ఇలా ఉన్నాయి:

- ఆదాయపు పన్నుల విభాగంలో ఉన్న లంచగొండితనాన్ని గురించి మాట్లాడుతూ: ఈనాటి జీవితం నిజాయితీగా లేకపోవడాన్నీ అత్యాశనూ ప్రోత్సహిస్తోంది.
- మీరు దేనిగురించైతే భయపడతారో దాన్ని, భయం మీవైపుకు లాక్కువస్తుంది. మీ భయమే ఇంకొకరిపై ప్రక్షేపిస్తుంది.
- మాస్టర్‌గారి కుటుంబంలో మాత్రమే నాలుగు తరాలకు చెందిన అభ్యాసీలు ఉన్నారు.

ఒమేగా పూర్వ విద్యార్థుల సెమినార్‌లో మొదటి భాగం సోమవారం, జూన్ మూడవతేదీనాడు ఆరంభమైంది. మాస్టర్ తొమ్మిది గంటలకు బయటకు వచ్చి సత్సంగ్ నిర్వహించారు. గంటసేపు నడచిన ఆ సత్సంగ్ తరువాత మాస్టర్ ప్రసంగించారు. స్ఫూర్తిదాయకంగా ఉన్న ఆ ప్రసంగంలో ఆయన, భారతదేశంలో వివిధ స్థాయిలలో ఉన్న అవినీతి, లంచగొండితనం గురించి మాట్లాడుతూ, భవిష్యత్తును సరిగ్గా తీర్చిదిద్దే బాధ్యత క్రొత్త తరం పై ఉంది- కేవలం తమ భవిష్యత్తునే కాక దేశభవిష్యత్తును నిర్మించే బాధ్యత వారిపై ఉంది అని చెప్పారు. అక్కడ ఉన్న విద్యార్థులందరు సమాజపు వత్తిడులకు లోబడి మారకూడదనీ, తాను మారకుండా ఉండే ఒక ఉత్ప్రేరకం లాగా పనిచేసే సమాజంలో మార్పు తీసుకురావాలనీ అన్నారు. ఒమేగా విద్యార్థులనుండి తాను దీన్నే ఆశిస్తున్నానని, కేవలం మంచి మార్కులు సంపాదించడం మాత్రమే కాకుండా, గాఢమైన వాంఛలు లేకుండా ప్రబలమైన ఆకాంక్షలకు విలువనిచ్చే మంచి మనుషుల్లాగా తయారవ్వాలని ఆశిస్తున్నానని అన్నారు. డబ్బు సంతోషాన్ని, సంతుష్టతను




ఇవ్వలేదనీ, కేవలం సంతుష్టతే సంతోషాన్ని ఇస్తుందని ఆయన పునరుద్ఘాటించారు. ఆ తరువాత మాస్టర్ కొంత మంది అభ్యాసీలను ప్రసంగించమని చెప్పారు. పూర్వ విద్యార్థులందరిని, ప్రతిరోజు ఉదయం తొమ్మిది గంటలకు సత్సంగ్ కోసం కాటేజ్‌కి వెళ్ళాలని చెప్పారు.

## వర్కింగ్ కమిటి మీటింగ్

యేడు వివాహాలు కూడా జరపాల్సుండటంతో, జూన్ అయిదవ తారీకున మాస్టర్ గారు సత్సంగానికి రావటానికి సిద్ధమయ్యారు. అయితే, సత్సంగ్ తర్వాత వర్కింగ్ కమిటీ మీటింగ్ కూడా ఉండటంతో, డాక్టర్ల సలహామేరకు తన కాటేజీ లోనే విశ్రమించారు. ఆయన బదులు సో. కమలేష్ మెడిటేషన్ హాలుకు వెళ్ళారు. వర్కింగ్ కమిటి సభ్యులు మాస్టర్ గారి కాటేజిలోనే సమావేశమయ్యారు. మాస్టర్ గారు సమావేశంలో పూర్తి సమయము పాల్గొన్నారు. ఇలా జరిగి చాలా రోజులయ్యింది. సాధారణంగా ఆయన సమావేశం చివర్లో మాత్రమే పాల్గొంటున్నారు. సమావేశపు అజెండాను చూసి మాస్టర్ గారు సంతోషించారు. సింగపూర్, ఖతార్లలో ధ్యాన మండపాలను నెలకొల్పటం, ఒమేగా స్కూలుకు ఇంటర్-నేషనల్ బాకులోరేట్(ఐ.బి) స్కూల్ గా గుర్తింపు లభించటం, అభ్యాసులు, ప్రశిక్షకుల ట్రైనింగ్ ప్రోగ్రాములను మెరుగుపరచటం - ఇలా సంస్థలో మంచి పనులు జరుగుతున్నాయని అన్నారు.

**భారతదేశంలో ఆశ్రమాల సంఖ్య పెరుగుతుండటాన్ని గురించి ఆయన ప్రస్తావించారు. కానీ సహజమార్గం పట్ల అంకితభావమున్న కనీసం రెండు కుటుంబాలవారు మాత్రం, అక్కడ ఉండి ఆశ్రమాన్ని పరిరక్షించటానికి నిరాకరించటం ఆయన్ని విచారపరిచింది. తన దగ్గర రిటైరైన అభ్యాసులు/ ప్రశిక్షకుల జాబితా ఉందనీ, కానీ వారి తాను అవసరమనుకున్న చోట ఉండటానికి ఇష్టపడట్లేదని ఆయన చెప్పారు.**

సమావేశం అనంతరం ఆయన అతిమెల్లిగా తన కుర్చిలోంచి లేచి వాకరు సహాయంతో తన ఆఫీసులోకి వెళ్తూ 'నొప్పిని ఇచ్చినప్పుడు శక్తిని కూడా ఆయనే ఇస్తాడు' అన్నారు. ఆయన అలసటగా ఉన్నప్పటికీ, ఆ రోజు పెళ్ళైన జంటలందరినీ కలిసి, వారిని ఆశీర్వదించి వారితో ఫొటోలు తీసుకున్నారు.

## ఒమేగా పిల్లలతో సంభాషణ

ఒమేగ అలుమ్ని(పాత విద్యార్థులు)సభ్యులతో మాస్టరుగారు చాలా సమయం గడిపారు. ఒక సందర్భంలో, సెమినార్ కు వచ్చిన డబ్భై మందికి పైగా ఉన్న పిల్లలు మాస్టర్ గారి ఆఫీసును పూర్తిగా చుట్టుముట్టారు. వారు ఎన్నో ప్రశ్నలు వేసారు. మాస్టర్ గారు కూడా అంతే ఉత్సాహంతో వాటికి సమాధానాలిచ్చారు.

ఒక సోదరి పొద్దున్నే లేచి ధ్యానం చేసుకోవటం కష్టం అని చెప్పగా, మాస్టర్ గారు 'నాకు రోజు నా పడగ్గదిలోనుంచి పక్షుల శబ్దాలు వినిపిస్తాయి. రెండున్నరకు ఒక పక్షి నిద్రమత్తులో కూస్తూంటుంది, మూడున్నరకి ఒక అరడజను పక్షులు పాడటం మొదలెడతాయి. ఐదింటికల్లా అన్నీ మేలుకొని, ఒకదాన్నొకటి పిలుస్తూంటాయి, పాడుతూంటాయి'. కాబట్టి అలవాటు చేసుకో అంతేకాని 'పరగడుపునే లేచి ఏంచేయను' అనకు. నీకు తెలుసా 'నేను ఏ రోజు పని ఆ రోజు పూర్తిచేయందే నిద్రపోను, ఏదీ కూడా మరుసటిరోజుకు వాయిదా వేయను - ఉత్తరాలైనా, మెయిలయినా, సిట్టింగులైన - ఏదైనసరే'. నా చుట్టుపక్కల వాళ్ళు, 'మీరు అలిసిపోయారు, విశ్రాంతి తీసుకోండి' అంటే నేను 'పని పూర్తైన తర్వాతే విశ్రాంతి' అంటాను. విశ్రాంతి అనేది పని మధ్యలో కాదు, పని పూర్తైన తర్వాతే. లేదు లేదు నేను అలిసిపోయాను అంటే... 'లేదు నువ్వేమీ అంత అలిసిపోలేదు. అది కేవలం ఒక చెడు అలవాటు మాత్రమే. క్రమశిక్షణ లేకపోవటమనేది ఒక చెడు అలవాటు, క్రమశిక్షణగా ఉండటం మంచి అలవాటు'.

పెళ్ళిని గురించి ప్రస్థావిస్తూ మాస్టర్ గారు 'మీ కళ్ళతో కాదు, హృదయంతో నిర్ణయం తీసుకోండి. మీ తల్లిదండ్రులు చెప్పేవాటికి తలొగ్గకండి. ఇది నా జీవితం, మీ జీవితం మీరు గడిపారు. మీరు ఎవర్ని పెళ్ళి చేసుకోవాలో నేను చెప్పలేదు, కాబట్టి నేను ఎవర్ని చేసుకోవాలో మీరు చెప్పకండి. నా హృదయం ఎప్పుడు చెప్తే అప్పుడు, ఎవర్ని చెపితే వారిని చేసుకుంటాను', అని చెప్పండి. 'అంతే కానీ కులం, డబ్బు ఉన్నవాడ్నో, లేక అమితాబ్ బచ్చన్ లాంటివాడినో కాదు.

ఒకమ్మాయి 'నేను 'పాలిటిక్స్ (రాజకీయాలు)' చదవాలనుకుంటున్నాను' అంది. అప్పుడు మాస్టర్ గారు, "అదొక చెత్త సబ్జెక్ట్. పూర్తిగా అవినీతితో, అధర్మంతో నిండిపోయింది. నాకు లా, రాజకీయాలు రెండూ నచ్చవు. రెండింటిలోనూ అబద్ధాలు చెప్పాలి. 'సత్యం వద, ధర్మం చర' రెండూ అక్కడ సాధ్యం కావు. నేను పెద్ద పెద్ద



లాయర్లను, జడ్జులను కలిసినప్పుడు, 'మీరు అబద్ధాలు చెప్తారు' అని అంటే, వారు 'మేము అందరూ నడిచేబాటలోనే నడుస్తున్నాము ' అంటారు. లాయరనే వాడు కేసు విషయంలో జడ్జి సరైన నిర్ణయం తీసుకునేలా చేయాల్సిన వ్యక్తి. కాని అతడి దృష్టంతా కేవలం తన క్లైంటు కేసు గెలవటం మీదే ఉంటుంది" అన్నారు. అందుకామ్మాయి, 'నేను నిజాయితీ గల మొట్టమొదటి రాజకీయవేత్తనౌతాను' అంది. అప్పుడు మాస్టర్ గారు, "అలా అయితే నువ్వు త్వరలోనే అక్కడ ఇమడలేవని తెలుసుకుంటాను. ఇప్పటి పరిస్థితులలో ఎవరికీ సహనం లేదు, నిన్ను బయటకు తరిమికొడతారు" అన్నారు. అని మళ్ళీ ఇలా అన్నారు. "నీకు పనికొచ్చేదేదైనా చెయ్యి - నీకూ, నీ దేశానికి పనికొచ్చేది. అంతే కానీ రాజకీయాలనుద్ధరిస్తాను లాంటి ఊహలు కాదు. నేనొకసారి బాబూజిని అవినీతిని గురించి అడిగాను. అప్పుడాయన, 'అది చాలా లోతుగా, పలు దిశలా వ్యాపించి ఉంది. దాన్ని నిర్మూలించటం ఒక్కడి వల్ల కాదు. కేవలం భగవంతుడు మాత్రమే దాన్ని మార్చగలడు' అన్నారు. కాబట్టి మనం ప్రార్థన చేయాలి. రాజకీయాలను మార్చటానికి రాజకీయాలలో ఉండనక్కరలేదు. ప్రతి వ్యక్తి తనకోసం తాను న్యాయబద్ధంగా ఉండాలి. నువ్వు నిజం చెప్తే నిన్నెవరూ పొగడరు. కానీ నిజాయతీగా నిజం చెప్పానన్న తృప్తి నీకు ఉంటుంది. నా మాస్టర్ గారన్నట్లు, నిజాయతి గా ఉంటే అదే నీకు ప్రతిఫలం. ఎందుకంటే, 'నిజాయతిగా ఉండడంవల్ల నీకేమొచ్చింది' అని జనాలు నిన్నడగవచ్చు. అలా ఉండడంవల్ల ఏమీ రాదు. అయితే మనం చేసే పనే మనకు ప్రతిఫలం" అన్నారు.

ఇంకొకబ్బాయి, 'నేను మా నాన్నగారి వ్యాపారాన్నే కొనసాగిద్దామనుకుంటున్నాను' అన్నాడు. అందుకాయన 'అలాగే, కానీ గుర్తుంచుకో, నిజాయితీ అయిన పెట్టుబడి ఎప్పుడూ మంచిదే. నిజాయతీగా అయితే నీకు ఎనిమిది, తొమ్మిది, పది శాతం రావచ్చు, అవినీతి పెట్టుబడితో నలభై శాతం రావచ్చు. కానీ అందులో ప్రమాదం ఉంది. ఔనాకాదా? నీ డబ్బు పోవచ్చు, నీకు చెడ్డ పేరు రావచ్చు, జైలుకు కూడా వెళ్ళాల్సిన పరిస్థితి రావచ్చు. నిజయతీగా వెళ్తే నీకంత డబ్బు రాకపోవచ్చు. కానీ నువ్వు సరైన పెట్టుబడులు పెడితే, ఆనందంగా, నిశ్చింతగా జీవించవచ్చు' అని చెప్పారు.

ఇంకొక పిల్లవాడు, 'మాస్టర్, నేను ఏం చేయాలో, ఎటు వెళ్ళాలో నాకు తెలియట్లేదు' అన్నాడు. అందుకు మాస్టర్ గారు 'దిగులు పడకు, ద్వారం అదే తెరుచుకుంటుంది. నువ్వు వెళ్ళే మార్గంలో ఒకటే దారుంటే పరవాలేదు, కానీ రెండుమూడుంటే తేల్చుకోవటం కష్టమే. కాబట్టి ఎంపిక చేసుకోవటంతో ఎప్పుడూ ఇబ్బందే. నీకు 'ఛాయిస్' ఉండి నువ్వు మూడు, అయిదు, పదిహేను దారుల్లో వెళ్ళవచ్చనుకున్నప్పుడు, ఎటు వెళ్ళాలో తెలియదు కాబట్టి నీకు కంగారు, బి.పి. అన్నీ వస్తాయి'. ఎందుకంటే ఎప్పుడూ, హృదయం ఒకపక్కకి లాగితే, మనస్సు ఇంకొక పక్కకి లాగుతుంది. అప్పుడు మీరు మనస్సును ఊరికే ఉండమని చెప్పి, హృదయం సూచించే మార్గంలో వెళ్ళాలి. అలా అయితే మీరెప్పుడూ తప్పుదారి పట్టరు" అన్నారు.

జూన్ నెల మధ్యకొచ్చేసరికీ, రెండు సెమినార్లూ అయిపోయి కాటేజిలోని పరిస్థితి మామూలుకు రాసాగింది. మాస్టర్ గారు మెల్లిగా కోలుకుంటుండటంతో ఆయన దినచర్య కూడా సర్దుకుంటోంది. ఆయన అభ్యాసులకి మరింత ఎక్కువ సమయం ఇస్తున్నారు.



**సహజ్ సందేశ్ నం. 2013.26 గురువారం, జూన్ 6, 2013**

**పూజ్య గురుదేవుల ఆరోగ్యంపై గమనిక**

ప్రియ సోదరిసోదరులారా

మాస్టర్ గారి ఆరోగ్యంపై సమాచారం అందించి, సుమారు నెలపైనే అయిపోయింది. మాస్టర్ గారు చికిత్సకు బాగానే స్పందిస్తున్నారు. ఊహించిన విధంగానే కోలుకుంటున్నారు. ఆయన ఎముకలు గట్టిపడి, కదలడానికి దోహదపడుతున్నాయి. పూర్తిగా కోలుకోటానికి రెండునెలలు పట్టవచ్చు.

డా. నట్వర్ శర్మ

## ఒమేగా అలుమ్ని మీట్

మొదటి, రెండవ బ్యాచిలకి చెందిన డబ్బైఅయిదు మంది ఒమేగా పిల్లలు జూన్ మొదటివారంలో అల్యూమ్ని మీట్ కు హాజరయ్యారు. సెమినార్ కు అనుమతి లభించినప్పటి నుంచీ ఆ యువ అభ్యాసులు ఎంతో ఆతృతతో నిరీక్షిస్తున్నారు. చివరికి మాస్టర్ గారిని కలిసినప్పుడు వారి ఆనందానికి అవధుల్లేవు. మాస్టర్ గారు మొదటిరోజున వారిని కలిసి, సిట్టింగ్ ఇచ్చి వారితో కాసేపు ముచ్చటించారు. సంతృప్తిగా, నిజయితీగా ఉండడం గురించి మాట్లాడారు. తాను కలగంటున్న భావిభారత నిర్మాణంలో, వారు పోషించవల్సిన పాత్రను సమర్థవంతంగా పోషించి, ప్రపంచానికి దివిటీలుగా నిలవాలని, ఆయన వారిని కోరారు. మార్పు కోసం చేసే ఈ ప్రయత్నంలో, తాను మారిపోకుండా మార్పు తీసుకొచ్చే ఉత్ప్రేరకములా ఉండాలని ఆయన చెప్పారు.

రెండవరోజు కార్యక్రమం, మాస్టర్ గారి కాటేజిలో ఉదయం తొమ్మిదిగంటల సత్సంగ్ తో ప్రారంభమైంది. ఆ తర్వాత సో. కమలేష్ పిల్లలనుద్దేశించి ప్రసంగించారు. ఆయన "ఎన్నుకోవడము, మనసుపై ముద్ర, సంతృప్తి" అనే వాటిపై మాట్లాడారు.

ఆ తర్వాతి మూడురోజులు ఫెసిలిటేటర్ (నిర్వహణకర్త) లతో ధీర్ఘమైన, లోతైన సమావేశాలు జరిగాయి. సాధన, వైఖిరి, దైనందిన జీవితంలో ఎదురయ్యే సమస్యలు, ఇతరులతో కలిసున్నప్పుడొచ్చే ఎడ్జస్ట్- మెంట్ సమస్యలు మొదలైన వాటిని గురించి చర్చించారు. తమ కష్టాలను పంచుకునేందుకు, తమ స్వీయానుభవాలతో ఒకరికొకరు సహాయం చేసుకోవటానికి, నిర్వహణకర్తల నుండీ సలహాలను పొందటానికీ ఈ సమావేశం ఒక చక్కని వేదికను కల్పించింది. అయిదవ రోజున అందరూ, ఈ సమావేశం నుండీ తాము ఏం నేర్చుకున్నారనే దానిపై మాట్లాడారు. ఈ పాత విద్యార్థులు తమ స్కూలుకు వెళ్ళి, ఆ రోజంతా తమ టీచర్లతోనూ, స్టాఫ్ తోనూ గడిపారు. సో. కృష్ణ, సో. పునీత్ లాల్ భాయి పిల్లలతో ముచ్చటించారు.

సమావేశం చివర్లో, విద్యార్థులు మాస్టర్ గారికోసం ఒక సాంస్కృతిక కార్యక్రమాన్ని నిర్వహించారు. కొన్ని పాటలు, నృత్యం(గర్భ పద్ధతి) ని ప్రదర్శించారు. సో. కమలేష్, కార్యక్రమానికి ముగింపు పలుకుతూ 'ప్రాణాహుతి స్వీకరించిన వారు ఎలా ఉంటారు'? అని ప్రశ్నించి, దానిపై వారు దృష్టిపెట్టి, వచ్చే సంవత్సరం వారు వచ్చినప్పుడు దానికి సమాధానం తీసుకురావాలని చెప్పారు.

సాంస్కృతిక కార్యక్రమం అనంతరం పిల్లలు మాస్టర్ గారిని కలిసి, ఆయనతో గ్రూప్ ఫొటోను తీసుకున్నారు. ఫొటోలు తీసుకుంటున్నప్పుడు మాస్టర్ గారు వారినుద్దేశించి, 'ఈ అల్యూమ్ని ఒమేగా స్కూలు యొక్క ఆత్మ. మీరు తీసే ఫొటోలకి 'ద సోల్ ఆఫ్ ఒమేగా' అని పేరు పెట్టండి' అని చెప్పారు.

మరుసటి రోజు విద్యార్థులంతా, బాధ్యతనెరిగిన భుజాలతో, ప్రేమ, ధైర్యం, తపన నిండిన హృదయాలతో, వచ్చే సంవత్సరం మరింత మెరుగ్గా తయారైవస్తామన్న ధీమాతో, తమ గమ్యస్థానాలకు బయల్దేరారు.

## ఒమేగ అనే ఆశాకిరణం - నిర్వహణకర్త దృక్పధం నుండి

సో. విక్టర్ కణ్ణన్

నిత్యం పెరుగుతున్న అవినీతి, దానిపట్లున్న స్థబ్దతతో అలుముకున్న ఈ చీకటి తరుణంలో, ఒమేగా స్కూలు, ఆ స్కూలు పాతవిద్యార్థులు, ఆశాకిరణాల్లాంటివారు. ఇన్నేళ్ళూ పదిలంగా రక్షణ కల్పించిన వాతావరణాన్ని వీడి, పై చదువులపేరుతో, ప్రపంచంలోని ఒడిదడుకులను ఎదుర్కోవటానికి ఒమేగా పిల్లలు బయటకొచ్చారు. ఆధ్యాత్మిక అభిలాషలకు, సమతుల్య జీవనానికి వీలైన వాతావరణాన్ని, ప్రేమనూ అంతగా అందించలేని ఈ బయట ప్రపంచం యొక్క సవాళ్ళను వారెదురుకుంటారు. అంతేకాక, తమకు లభించిన ఈ కొత్త స్వేచ్ఛపట్ల, పనికిరాని అలవాట్లను అలవర్చుకునే కొత్త అవకాశాల పట్లా వారు ఆకర్షితులవచ్చు.

అందుకే సంవత్సరంలో ఒక్కసారి వారు మణపాక్కం వచ్చేలా చేయాలనే మాస్టర్ గారి ఆలోచన అద్భుతమైనది. దీనికి సంబంధించిన వారందరూ దీని గురించి లోతుగా, పద్ధతి ప్రకారంగా ఆలోచించాలి. ఈ సమావేశం ద్వారా, పిల్లల బాధలను విని, అర్థం చేసుకోటానికి పెద్దలకొక అవకాశం లభించింది. తాము వయస్సులో ఉన్నప్పటి అనుభవాలను, ఎదుర్కొన్న సందిగ్ధతలను వారితో పంచుకునేందుకు ఇది ఒక సందర్భానిచ్చింది. ఇలా చేయడంవల్ల పిల్లలు కూడా తమ బిడియాన్ని వదిలి, ధైర్యం తెచ్చుకుని హాయిగా గడిపారు. ఇప్పుడు వారు మరింత విశ్వాసంతో, నమ్మకంతో తిరిగి వెళ్తున్నారు. వెబినార్ ల ద్వారా సైన్స్ ఎండ్ స్పిరిచ్యాలిటి క్లబ్, గ్లోబల్ యూత్ నెట్‌వర్క్ లాంటి విశ్వవిద్యాలయాల్లో జరుగుతున్న విద్యార్థి కార్యక్రమాల వివరాలు, యూ కనెక్ట్ నేతృత్వంలో నిర్వహించిన స్వీయప్రగతి కార్యక్రమాల వివరాలు పంచుకోవటం, వారికి ఉపయోగపడింది.

సహకారాన్నందించి, స్పష్టతను చేకూర్చి వారిని బలోపేతం చేయాలన్న లక్ష్యం నెరవేరిందని నేననుకుంటాను. కానీ ఇది తాత్కాలికమైన ఊపు, ఉత్తేజం కావచ్చు. ఇదే ఉత్సాహాన్ని కొనసాగేలా చేయాలంటే, వారు ఒకరికొకరు అందుబాటులో ఉండేలా చేయాలి. తమకు పరిచయమున్న తమ స్నేహితులతోనే కాక ఇంకా పెద్ద సమూహంతో వారిని కలిపి, చివరికి సహజమార్గంలో భాగంగా చేసే ప్రయత్నం చేయాలి. అయితే తమ కార్యక్రమాలను పంచుకునేందుకు, వారికి ఎప్పుడూ ఒక వేదిక ఉండడం మంచిదే.

సమావేశపు మూడవరోజున నాకు హఠాత్తుగా, 'వీరు మంచి పిల్లలు, ఎటువంటి వంచన, కపటం లేని నిజమైన, స్వచ్ఛమైన పిల్లలు. మాస్టర్ గారు నమ్మి, నిలబడే సిద్ధాంతాలపై వీరికి చాలా గౌరవం ఉంది', అనిపించింది. కాబట్టి ఈ పిల్లల వల్ల, మనకింకా ఆశ ఉందన్న ఉత్సాహంతో నేను బయటకొచ్చాను. ఈ పిల్లల్లో, తమ పట్ల, తమ సమాజం పట్ల బాధ్యతను మనం పెంపొందించినట్లైతే, మరింత కొత్తదైన, పటిష్టమైన ప్రపంచ నిర్మాణాన్ని త్వరితగతం చేసినట్లే.

## వృద్ధ అభ్యాసుల కొరకు పరమ్‌ధామ్ అశ్రమము



వయసులో 60 సంవత్సరములకు పైబడిన అభ్యాసులు పరమ్ ధామ్ అశ్రమంలో ఉండుటకు మరియు వారి సాధనను మరింత మెరుగుపరుచుకొనుటకు, మస్టర్ గారు అనుమతి ఇచ్చి, ఆ ఆశ్రమంను దీవించియున్నారు. ఈ అవకాశమును 2 నుంచి 6 నెలలు, సద్వినియోగించుకోదలచిన అభ్యాసులు ధరఖాస్తు చేసుకొనవచ్చును. అనుమతించబడిన అభ్యాసులకు తగిన బస, భోజన సౌకర్యములు మరియు ఇతర ముఖ్యమైన సదుపాయములు ఏర్పాటు చేయబడతాయి. వసతి అవకాశమును బట్టి, అభ్యాసులకు వారి బసకు సంబంధించిన నిర్ణీత సమయములు తెలియజేయబడతాయి. పరమ్ ధామ్ అశ్రమం గురించి, దాని చిరునామా, అందు గల ఇతర సౌకర్యములు మరియు దరఖాస్తు పత్రములు ఈ దిగువ ఇవ్వబడిన లింక్ లో ఉంచబడినవి. http://www.sahajmarg.org/smww/param-dham. పూర్తిచేసిన దరఖాస్తు పత్రములను, paramdham@srcm.org అనే ఇ-మైల్ అడ్రస్ కు పంపవలెను.

## మిషన్ చరిత్ర మరియు భవిష్యత్తు కొరకు మూలములను తయారుచేయడంలో అభ్యాసుల పాత్ర

మిషన్ గ్రంథాలను, ఛాయా చిత్రములను, దృశ్య-శ్రవణ డిస్కులను మరియు ఇతర గ్రంధ-వ్యాకరణాది విషయ సంపుటిలను సురక్షితముగా ఉంచుటపై మన ఆర్కైవ్స్, ఇప్పటివరకు దృష్టి కేంద్రీకరించినవి. ప్రస్తుతము, వీటిని, "చారిత్రక దృక్పథముతో" విశదీకరించడానికి ప్రయత్నం చేయుచున్నాము. చారిత్రక రికార్డులను మరియు ఇతర మీడియా పద్ధతులను పొందుపరచడం వలన, ఉదాహరణకు 100 సంవత్సరముల తర్వాత, ఎవరైన ఒక చరిత్రకారుడు మన మిషన్ చరిత్ర పరిశోధించడంలో, ఈ

"ఛారిత్రక దృక్పథము" ఉపయోగపడుతుంది. ఈ రోజున మనకు సర్వ సాధారణముగా, అనుపయోగంగా కనిపించే విషయములు, దశాబ్దముల తర్వాత, కొన్ని గ్రంథాలను సృష్టిస్తాయి.

అందువలన, పాత రికార్డులను సేకరించడం, ప్రస్తుతం ఉన్నవాటిని జాగ్రత్త పరచడం చాలా ముఖ్యమైన పని. మణపాక్కంలో అటువంటి ఆర్కైవ్ ను తయారుచేయుటకుగాను, చారిత్రక అవగాహన, కంప్యూటర్ పరిజ్ఞానముతోబాటు, అర్కైవింగ్ లేదా గ్రంధాలయ నిర్వహణలలో అనుభవంగల అభ్యాసులను ఆహ్వానించడమైనది. అనుభవంగల, అర్హతకలిగిన అభ్యాసులకు పూర్తి సమయం ఉద్యోగావకాశములు కూడా కలవు.

## అప్పుడే ప్రారంభించిన సమయంలో...

ఛారిత్రక అర్కైవ్ ను తయారుచేయుటకు అవసరమైన, ప్రాథమిక, మౌలిక సమాచారాన్ని సేకరించడానికి, వందల కొలది స్వయంసేవకులు వివిధ కేంద్రాలనుంచి, జోన్స్ నుంచి, దేశాలనుంచి ముందుకు వస్తున్నారు. మిషన్ పుట్టుక, అభివృద్ధి, మాస్టర్లు వారి వారి కాలంలో నిర్వహించిన పాత్రలు మొదలగు అంశాలపై, మిషన్ లో చాలా కాలం నుంచి ఉన్న అభ్యాసులను, స్వయంసేవకులు ప్రశ్నించి, వారి అనుభవములను, సమాధానములను రికార్డు చేయుపని ప్రారంభించియున్నారు. భారత్ లో, ఇతర దేశాలలో "జోనల్ హిస్టరీ కో ఆర్డినేటర్స్", ఒక చురుకైన జట్టు ను ఏర్పరిచి, నిరంతర విశ్లేషణ, సూత్రప్రాయమైన సలహాలు ఇవ్వడం ద్వారా స్వయంసేవకులకు తోడ్పడుతూ, ఈ కార్యక్రమంను నిర్వహిస్తున్నారు. మిషన్ నిరంతర అభివృద్ధీ, ఆర్కైవ్ ఫైళ్ళ అప్ డేట్స్, క్రొత్త రికార్డులు, ఛాయా చిత్రములు మరియు వ్యాస-వ్యాసంగములు మొదలగు వాటివలన, ఈ మహత్తర కార్యక్రమం కొనసాగుతూనే ఉంటుంది.

మిషన్ చరిత్రలో అతి మౌలిక, విశిధమైన దశలో ఉన్న విషయములపై పరిశోధన చేయుటకు ఆసక్తి ఉన్న అభ్యాసులు, మిషన్ కార్యాలయంలో సంప్రదించగలరు. మిషన్ భవిష్యత్తులో జరగబోవు విషయముల మూలములను ఒక చరిత్రగా, ప్రస్తుతం పదిలపరచడంలో అభ్యాసులకు ఉన్న ఆసక్తి, శ్రద్ధ సజీవంగా ఉన్నట్లైతే, ఈ మహత్తర కార్యక్రమపు భవిష్యత్తు ఆశాజనకంగా ఉంటుంది. జూన్ 5, 2013న జరిగిన కార్యనిర్వహణ చిట్టచివరి సమావేశంలో ఈ కార్యక్రమమును గూర్చి మాస్టర్ గారు వివరిస్తున్నప్పుడు, "మనం మన భవిష్యత్ చరిత్రను ప్రస్తుతంలో నిర్మించుకొంటున్నాము" అని ఆయన అనుకొన్నట్లనిపించింది.

## మార్గదర్శకుని అనుసరించండి

దీనిని బట్టి ప్రపంచవ్యాప్తంగా ఈ కార్యక్రమమును నిర్వహించడానికి ఆయనకు ఉన్న వ్యక్తిగతమైన ఆసక్తి వ్యక్తమవుతుంది. ఇప్పటి వరకు, మన మిషన్ లో మన మాస్టర్ గారు మాత్రమే, భవిష్యత్తు గురించి, అన్నీ రికార్డు చేసియున్నారు - అవి తన మాస్టర్ గారి జీవితం గురించి కానివ్వండి, బోధనలు, ప్రయాణాలను గురించి కానివ్వండి, లేదా మాస్టర్ గారి స్వంత ఆధ్యాత్మిక అభివృద్ధి మరియు వ్యక్తిగతమైన జీవితం గురించి కానివ్వండి. చరిత్ర మూలంను అందిస్తున్నట్లుగా, ఒక చరిత్రకారుని మాదిరిగా, ఆయన తను, మాస్టర్ గారితో చేసిన సంభాషణలను, సొంత దినచర్యను జాగ్రత్త పరచియున్నారు. ప్రతి అభ్యాసీ, తన సాధనలో తన అనుభవాలను రికార్డు చేసినట్లైతే, మన మిషన్ చరిత్ర లో, మనకు ఎంత సమాచార సంపద ఉండునో, ఈ రోజున అది అందరికి ఎంత అందుబాటులో ఉండేదో మనం ఊహించుకోవచ్చు.

### మీరు ఏ విధంగా సహాయపడగలరు ?

1. మీరు స్వయంసేవకులు కావాలనుకొంటే, మీ జోనల్-ఇన్-చార్జి గారిని సంప్రదించండి. వారు మిమ్మల్ని, "హిస్టరీ కోర్డినేటర్" తో కలిసే ఏర్పాటు చేస్తారు.

2. చారిత్రక ప్రాధాన్యత ఉన్న సమాచారమును ఎవరైన పాలుపంచుకోగలరని మీకనిపిస్తే, వారిని మీ జోన్ హిస్టరీ కోర్డినేటర్ కు పరిచయం చేయండి.

మరిన్ని వివరములను mission.history@srcm.org కి ఈ-మైల్ చేసి తెలుసుకొనవచ్చును.

# బాలల వేసవి క్యాంపులు



## ది వండర్ఫుల్ టెన్ - ఇండోర్, మధ్య ప్రదేశ్

ఇండోర్ సెంటర్లో సుమారు 40 చిన్నారులతో, "ది వండర్ఫుల్ టెన్" అనే పుస్తకం ఆధారంగా, ఒక 6 రోజుల కార్యక్రమము ఏర్పాటు చేయబడినది. దేవుని స్మరణలో మన జీవితాలను సరియైన పద్ధతిలో ఎలా జీవించాలి, వనరులను తెలివైన మార్గములో ఎలా ఉపయోగించుకోవాలి, అందరితో సోదర భావంతో, ప్రేమతో, దయతో ఎలా జీవించాలి మొదలగు అంశాలను ఈ పుస్తకం భోదిస్తుంది. సహజ మార్గపు దశ నియమములు ఈ పుస్తకంలో వివరించబడ్డాయి.

"సరైన మార్గములో ఎలా జీవించాలి" అన్న బాబూజీ గారి భోధన తో ఈ కార్యక్రమం ప్రారంభమైనది. ప్రతీ రోజు, సహజ మార్గపు 2 నియమములకు కేటాయించబడినది. చాలా మంది స్వయంసేవకులు ఈ కార్యక్రమపు అంతర్లీన అంశమును తీర్చిదిద్దడంలో, ఆటలు-నాటకములను పుస్తకంలో ప్రస్తావించిన విధంగా, పిల్లలకు మంచి వ్యక్తిత్వ వికాశం పెంపొందించే రీతిలో, నిర్వహించడంలో నిమగ్నమైనారు. పిల్లలు ఆద్యంతం ఉత్సాహభరితంగా పాల్గొని, ఆనందించడం వలన ఈ కార్యక్రమం పిల్లల్లో మంచి ప్రభావంను చూపించిందనిపించింది.

## విశాఖపట్నం

7 - 17 సంవత్సరముల మధ్య గల, సుమారు 100 మంది పిల్లలకు మే 19 - 21 వరకు 3 రోజుల క్యాంపు విశాఖపట్నం ఆశ్రమంలో నిర్వహించడమైనది. ప్రార్థన అనంతరం పరిచయ కార్యక్రమాలతో ఈ క్యాంపు ప్రారంభించబడినది. పిల్లలు 4 గ్రూపులుగా విభజింపబడ్డారు. ధ్యానం వలన ఉపయోగములు, వ్యక్తిత్వ



నిర్మాణము వంటి విషయములపై సెషన్లు నిర్వహించబడ్డాయి. మార్గదర్శకత్వ లక్షణాలు, కలసి పనిచేయడం, మన గురువుల బాల్య చరిత్ర మొదలగు అంశాలపై ప్రెసెంటేషన్స్ ఇవ్వబడ్డాయి. చిత్రాలకు రంగులు దిద్దడం, క్రాఫ్ట్ పని, యానిమేటెడ్ చిత్రాలను చూడడం, వక్తృత్వపు సెషన్స్, క్లే మోడలింగ్, క్విజ్ మరియు ఆరుబయట ఆడుకొనే ఆటలు కూడా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమం జరుగుతున్నప్పుడు, యువ స్వయంసేవకులు, ఆశ్రమ ప్రాంగణమును, పరిసర ప్రాంతాలను శుభ్రపరిచారు. రాత్రి 9 గంటల విశ్వ ప్రార్థన, దిన చర్య వ్రాయడం, రాత్రి నిద్రపోయేముందు ప్రార్థనల యొక్క ప్రాముఖ్యతలు వివరించబడ్డాయి.

శారీరక వ్యాయామం, సూర్యోదయాన్ని ఆస్వాదించడం ఉదయపు కార్యక్రమంలో అంశాలు. స్వయం క్రమశిక్షణ, నిజం మాట్లాడే ధైర్యం, ఆహ్లాదంగా జీవించడం, మరియు సహనము లపై చిన్నారులకు సూచనలు ఇవ్వబడ్డాయి. ఈ కార్యక్రమంలో పాల్గన్న పిల్లలకు, స్వయం సేవకులకు ముఖ్య అతిధిచే బహుమతి ప్రధానంతో కార్యక్రమం ముగిసినది. కొంతమంది తల్లిదండ్రులు సహజ మార్గ సాధనపై మక్కువ చూపించగా, మరికొంత మంది మిషన్లో చేరి, సభ్యత్వమును తీసుకొన్నారు. వేసవి క్యాంపులలో హాజరుకావడానికి, పిల్లలు తమ ఆనందమును, ఉత్సాహాన్ని వ్యక్తం చేసారు.

## పిల్లల కార్యక్రమము, జల్‌గావ్, మహారాష్ట్ర

జల్‌గావ్ సెంటర్, దాని పరిసర ప్రాంత సెంటర్ల నుండి, సుమరు 26 మంది పిల్లలకు, జూన్ 9, 2013 వ తేదీన, జల్‌గావ్ సెంటర్ ఒక కార్యక్రమాన్ని నిర్వహించింది. కార్యక్రమం ప్రార్థనతో ప్రారంభమైనది. పిల్లలను ఆరుబయటి ఆటలకై ఉధ్యానవనంనకు తీసుకొనివెళ్ళడమైనది. ఉదయం ఫలహారం అనంతరం, కధావళి, చిన్న ప్రెసెంటేషన్ నిర్వహించబడ్డాయి. భోజన విరామం తర్వాత, పిల్లలు రంగుల కాయితాలతో వివిధ డిజైన్స్ చేయడం నేర్చుకొన్నారు. "దూరదర్శిని తో ఏం చేద్దాం?" అనే ముఖ్యమైన కార్యక్రమం కూడా జరిగినది. బహుమతి ప్రధానంతో కార్యక్రమం ముగిసినది. పిల్లలు ఉత్సాహంతో ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

జల్‌గావ్ సెంటర్, మరియు సమీప సెంటర్ల నుండి వచ్చిన , సుమరు 30 మంది అభ్యాసులతో పూర్తి దిన కార్యక్రమం జరిగినది. వివిధ అంశములపై ఇష్టాగోష్టి జరిగినది. జులై 24వేడుక, వారంగాన్ సెంటర్ లో నిర్వహించ నిర్ణయింపబడినది. సాయంత్రం 5గంటల సత్సంగముతో, పూర్తి దిన కార్యక్రమం ముగిసినది.



## సీతాపూర్, ఉత్తరప్రదేశ్




సీతాపూర్ సెంటర్లో బ్రిజ్ కిశోర్ టాండన్ మింటో దేవి బాలికల పాఠశాలోల 6 నుండి 12 వ తరగతి విద్యార్థులకు మే 21 నుండి 30 వరకు ఒక సమ్మర్ క్యాంప్ నిర్వహించారు. ఈ క్యాంప్ ముఖ్యోద్దేశము విద్యార్థులలో ఆధ్యాత్మిక కుతూహలాన్ని పెంపొందించడము. ఫెసిలిటేటర్స్ జీవితము, నేను ఎవరిని?, దేహము, మనస్సు, బుద్ధి, ప్రేమ, ప్రకృతి, ప్రార్థన, గురువు మరియు సృష్టికర్త లాంటి అంశాలను ఇందులో పొందుపరిచారు. సామాజిక చింతన మరియు ప్రస్తుత సమస్యలు లాంటి అంశాలపై ప్రావీణ్యమున్న నిపుణులు మాట్లాడారు.

మే 24న సీతాపూర్ SSP  సో॥ శ్రీ B.B  సింగ్ 'పోలీస్ ఆపరేషనల్ ఫ్రేమ్‌వర్క్' అనే అంశముపై, NCC  నుండి వచ్చిన కల్నల్ P.S  బింద్రా 'కాలుష్యము మరియు పర్యావరణము' అనే అంశముపై మాట్లాడారు. ఇవి విద్యార్థులను ఎంతో అలరించాయి. పాల్గొన్నవారందరికీ సర్టిఫికెట్ల ప్రధానముతో ఈ కార్యక్రమము ముగిసింది.

## అహ్మదాబాద్ ఆశ్రమము

గుజరాత్‌లోని రెండు జోన్లకు మే 31 నుండి జూన్ 2 వరకు, పిల్లలకు మూడు రోజుల క్యాంప్ నిర్వహించారు. 7-17 వయసున్న పిల్లలు 75 మంది పాల్గొన్నారు. దశాదేశాలలో పొందుపరిచిన విధముగా ఉన్నతమైన జీవిత విలువలను అలవర్చుట ఈ కార్యక్రమ ప్రధానోద్దేశ్యము. పాటలు నేర్చుకోవడము, చిత్రలేఖనము, క్రాఫ్ట్ వర్క్, పర్యావరణానికి చెందిన చర్చలు, ఆటలు, క్విజ్, వృత్తి విద్య వంటి అంశాలను పొందుపరిచారు. చిన్న కథలు, దశాదేశాలపై నాటకాలు వేశారు. ఈ క్యాంప్‌లో పాల్గొన్న వాలంటీర్లు దైవ కృపతో జనించిన మానవ వికాసముపై నాటకము ప్రదర్శించారు. దీనిని అందరూ ఎంతగానో మెచ్చుకున్నారు.

15మంది వాలంటీర్లు ప్రత్యేకించిన కార్యక్రమాలకి, గ్రూపులకి చెందిన పనులను చూసుకున్నారు. అన్ని గ్రూపులు క్రమశిక్షణ, సమయపాలన, శుభ్రత మరియు చర్చలను పర్యవేక్షించారు. 600 ఏళ్ళ చరిత్ర గల అహ్మదాబాద్ నగరములోని చారిత్రక సంపదగా గుర్తింపబడిన ప్రదేశాలకు కాలి నడకన వెళ్ళడము పిల్లలకి నగర చరిత్రని తెలుసుకునేలా చేసింది, ఇది ఈ కార్యక్రమములోనే ప్రధానాంశము. పిల్లలు ఎన్నో కార్యక్రమాలని ఆనందించినట్లు, వాటి నుండి నేర్చుకున్నట్లు వారు ఇచ్చిన ప్రతిస్పందన పత్రము ద్వారా అవగతమైనది.

## పన్వేల్, ముంబయి

13-17 మరియు 8-12 వయసున్న ప్రతి గ్రూపులో 45 మంది పిల్లలు, మే 17-19న మూడు రోజులు పన్వేల్‌లో నిర్వహించిన క్యాంప్‌లో పాల్గొన్నారు. వారు దగ్గరలో ఉన్న పుణె, నాసిక్ మరియు ఖోపోలి సెంటర్ల నుండి వచ్చారు. 17న ప్రారంభ కార్యక్రమము తరువాత హాస్యము, దాతృత్వములో మనిషికి, దైవానికి ఉన్న తేడా, నేను ఎవరు? - తాత్పర్యముపై గ్రూప్ ఆక్టివిటీస్ జరిగాయి. యువకుల నుండి వచ్చిన ప్రతిస్పందన, పరిశీలనలు ఫెసిలిటేటర్స్‌ని మంత్రముగ్ధులని చేశాయి. ప్రేమని అలవర్చుకోవడము, అసూయ, పక్షపాతము, ద్వేషము లాంటి భావనలని త్యజించడముపై - సాయంత్ర కార్యక్రమము జరిగింది. నిద్రకి ఉపక్రమించడానికి ముందు టీనేజర్స్‌ని దినచర్య వ్రాయమన్నారు.

రెండవరోజు ఉదయము యోగాతో ప్రారంభమైనది. టీనేజర్స్‌కి డబ్బు ప్రాధాన్యత మరియు యువకిలకి దశాదేశాలపై సంఖ్యలతో ఒక సృజనాత్మక పద్ధతిలో ఉపయుక్తముగా కార్యక్రమాన్ని నిర్వహించారు. పిల్లలకి ఆసక్తిని రేపే చిన్న వీడియోలని ప్రదర్శించారు, తరువాత క్విజ్ నిర్వహించారు. విజయానికి పునాదులు తరువాత, అందరూ తమ భవిష్యత్తుకి చెందిన ప్రశ్నలను వక్తను అడిగారు. సో॥ సుదేష్ త్రిపాఠి 'ఇంక్రెడిబుల్ ఇండియా' మరియు '10 సంఘటిత శాస్త్రీయ ఆవిష్కరణలు' పై వీడియో ప్రదర్శించారు. తరువాత క్విజ్‌లో మెదడుకు పదును పెట్టేవి, భ్రాంతి కలిగించేవి ఉన్నాయి.

తరువాత పిల్లలు ఆడుకోవడానికి దగ్గరలో ఒక ఉద్యానవనానికి తీసుకెళ్ళారు. పిల్లలు మాస్టర్ తన ఉపన్యాసలలో చెప్పిన కథలను నాటకాలుగా ప్రదర్శించారు, దీనికై వారు రెండు రోజులుగా సాధన చేస్తున్నారు. బహుమతి ప్రధాన కార్యక్రమముతో ఈ కార్యక్రమము ముగిసింది. పిల్లలు ఎంతగానో ఆనందించారని వారి ప్రతిస్పందన్ ద్వారా అవగతమైనది.





## నూతన నియామకాలు

సో॥ K.T కృష్ణన్, సెంటర్ ఇన్‌చార్జ్, పాలక్కాడ్

సో॥ C.K ప్రమోద్, సెంటర్ ఇన్‌చార్జ్, కొచ్చి / ఎర్నాకుళము

సో॥ P.K గోపీనాథ్ , సెంటర్ ఇన్‌చార్జ్, పట్టాంబి



## జోనల్ యూత్ సెమినార్, భోపాల్, మధ్యప్రదేశ్

18 - 35 మధ్య వయసున్న 45 మంది అభ్యాసీలకు భోపాల్ ఆశ్రమములో మే 11, 12న రెండు రోజుల జోనల్ యూత్ సెమినార్ జరిగింది. విధిశ, భోపాల్, గంజ్ బసోడా, హోసంగబాద్, ఇండోర్, జబల్‌పూర్, తికంఘర్, బెరాసియా, దిల్లోడ్, రేవా... సెంటర్ల నుండి విచ్చిన వీరందరూ పూర్తి ఉత్సాహముతో పాల్గొన్నారు.

'సహజమార్గాన్ని జీవితముతో అనుసంధానించడము' - ఈ కార్యక్రమ నేపథ్యము. రెజిస్ట్రేషన్ తరువాత 'జీవితములో సమతుల్యత' అంశముతో మొదటిరోజు ప్రారంభమైనది. జట్టుగా పనిచేయడము - రెండవ రోజు అంశము. ఈ రెండు అంశాలని వివిధ కార్యక్రమాల ద్వారా, ఉపన్యాసాలతో, మాస్టర్ వీడియోలతో, అంతఃపరిశీలన, ఆచరణలో పెట్టడము మరియు చిన్న చిన్న గ్రూప్ డిస్కషన్స్, ఉదాహరణలతో, నాటికలతో మరియు ఆటలతో రూపొందించారు. యువ అభ్యాసీలు సంపూర్ణ హృదయముతో పాల్గొని, మాస్టర్‌చే సృష్టించబడిన దైవిక వాతావరణాన్ని ఆస్వాదించారు. జీవితములో సమతుల్యత, జట్టుగా పనిచేయడము కీలకాంశాలుగా మాస్టర్‌తో అనుసంధానాన్ని తమతో తీసుకెళ్ళారు. పాల్గొన్న వారందరూ సంతోషించారు, ఇలాంటి కార్యక్రమము త్వరలో మళ్ళీ జరగాలని తమ అభిప్రాయాన్ని వెలిబుచ్చారు.

## రజతోత్సవము, విశాఖపట్నము

ఈ ఆశ్రమాన్ని మాస్టర్‌గారు మే 15, 1988న ప్రారంభించారు. ఈ సెంటర్ అభ్యాసీలు ఉత్సవాన్ని జరుపుకోవాలని భావించగా, మాస్టర్ ఈ ప్రతిపాదనని అంగీకరిస్తూ - ఉత్సవాలని యుక్తముగా జరుపుకోవాలని సూచించారు.

మే 15న ప్రారంభమైన ఉత్సవాలకి 12 సబ్ సెంటర్ల నుండి 600 మందికి పైగా అభ్యాసీలు హాజరయ్యారు. 1988లో సెంటర్ ఇన్‌చార్జ్‌గా ఉన్న సో॥ విశ్వపతి శాస్త్రి ఉ॥ 9 గం॥ సత్సంగ్ నిర్వహించారు. 1988 నుండి ఉన్న అభ్యాసీలు, వాలంటీర్లు మరియు నిర్వాహకులను అభినందించారు. సెంటర్ ఇన్‌చార్జ్ సో॥ K. సప్తముఖులు, ప్రత్యేకించి 1988 తరువాత మిషన్‌లో కొనసాగని అభ్యాసీలను ఆహ్వానించారు. వారు దాదాపు యాభై మంది హాజరయ్యి ఆశ్రమములో గడిపారు, వారిలో కొంతమంది తిరిగి సాధన ప్రారంభించాలన్న తమ ఆసక్తిని తెలిపారు.

ఆశ్రమ ప్రారంభోత్సవాన మాస్టర్ ఉపన్యసించారు, మాస్టర్‌తో సంబంధము, ఆశ్రమాల ఉద్దేశ్యము, సాధన యొక్క అత్యున్నత ఆవశ్యకత - ఆ అంశాలపై ఉపన్యాసాలు జరిగాయి.

ఉత్సవాలు సా॥ 6:30 గం॥ సత్సంగ్‌తో ముగిశాయి. ఈ కార్యక్రమ వివరాలని ప్రాంతీయ పత్రికలో ప్రచురించారు. ఇది అభ్యాసీలకు చిరస్మరణీయ దినము, కృపతో నిండిన ఈ ఉత్సవాలకి అభ్యాసీలు తమ సంతోషాన్ని మరియు కృతజ్ఞతని వ్యక్తీకరించారు.





## డియోరియా ఆశ్రమము, ఉత్తరప్రదేశ్

## కాంతి కేంద్రము

డియోరియా జిల్లా ప్రధాన కేంద్రము, ఇది ఉత్తరప్రదేశ్ తూర్పు భాగాన ఉంది. గోరఖ్‌పూర్ నుండి 50 కి.మీ. ల దూరములో ఉంది. డియోరియా అంటే దేవాలయాలు ఉన్న ప్రాంతము అని అర్థము. ఈ సెంటర్ 1994లో ప్రారంభమైనది. చపారా (బీహార్) చెందిన ప్రశిక్షకులు సో॥ రామదాస్ సింగ్ ఈ సెంటర్ ప్రారంభము కావడానికి ప్రధాన కారకులు. వారు తరచుగా ఈ సెంటర్‌కు వస్తుండటము వలన, కొన్నాళ్ళకు సో॥ అజయ్ తివారి ఈ సెంటర్‌కి మొదటి ప్రశిక్షకులయ్యారు. సో॥ తివారి గారి కృషి వలన ఇక్కడ అభ్యాసీల సంఖ్య బాగా వృద్ధి చెందినది. సమాజములోని అన్ని వర్గాల వారు మిషన్‌లో చేరారు. అందులో ఒకరు సో॥ రామ శంకర్ దీక్షిత్, వారు BHUలో మాస్టర్‌తో కలిసి చదివారు - తను ఇప్పుడు ప్రశిక్షకులు. అక్టోబర్ 15, 1999న మాస్టర్ డెయోరియా సెంటర్‌ను సందర్శించి ఇక్కడ కొన్ని గంటలు గడిపారు. మాస్టర్ ఇక్కడ కొద్దిసేపే ఉన్ననూ, డియోరియా అభ్యాసీలకు ప్రత్యేకమైనది.





సో॥ దీక్షిత్ ఇంటిలో క్రమముగా ఆదివారము సత్సంగ్ జరుగుతుండేవి. అభ్యాసీల సంఖ్య పెరగడముతో ఆశ్రమ అవసరాన్ని అందరూ గట్టిగా కోరుకున్నారు. అంకిత భావముతో పనిచేసే కొందరు అభ్యాసీలు జట్టుగా, వైద్య ప్రశాంత్ తివారి, డా॥ ముర్జానీ, సో॥ I.D. కేడియాలు ఇతర అభ్యాసీలతో కలిసి జున్ 21, 2001న ఆశ్రమ స్థలాన్ని కొన్నారు. మొత్తము 1.5 ఎకరాలున్న ఈ స్థలము డియోరియా పట్టణానికి 4 కి.మీ.ల దూరములో సోనూఘాట్ వద్ద ఉంది. ఆశ్రమ నిర్మాణము మార్చి 19, 2006న ప్రారంభమైనది. వంటశాలతో కలిపి ధ్యాన మందిరము 65x40 అడుగుల వైశాల్యముతో, 100 మంది అభ్యాసీలు ధ్యానము చేసుకోవడానికి అనుకూలముగా ఉంది. మాస్టర్ సూచనతో మిషన్ సెక్రటరీ సో॥ U.S భాజ్‌పాయి నవంబర్ 16, 2008న ఆశ్రమాన్ని ప్రారంభించారు. మాస్టర్ ప్రేమతో దీనికి 'శాంతి ఆశ్రమము' అని పేరు పెట్టారు.






ఆశ్రమము శోచాలయాలు, కేర్‌టేకర్ గది, అందాన్ని ఇనుమడింపచేయడానికి ఒక చిన్న తోట లాంటి సదుపాయలతో సంపూర్ణముగా ఉంటుంది. ఇక్కడ అభ్యాసీలు రాత్రి ఉండటానికి కూడా సదుపాయము ఉంది. దాదాపు 80 మంది అభ్యాసీలు క్రమముగా ఆదివారము సత్సంగ్‌కి హాజరవుతారు. దగ్గరి సెంటర్ల అభ్యాసీలతో కలిసి ఇక్కడ భండారాలు కూడా జరుపుతుంటారు. ఆదివారము సత్సంగ్‌లే కాకుండా స్థానిక అభ్యాసీలు - అభ్యాసీ శిక్షణ కార్యక్రమాలు, ఎస్సె ఈవెంట్‌లు నిర్వహిస్తుంటారు. భవిష్యత్తులో ఆశ్రమనికి గేట్, ప్రాంగణములో సౌర విద్యుత్తును అమర్చడానికి మేనేజ్‌మెంట్ యోచిస్తుంది.

మన ఆధ్యాత్మిక ప్రగతికై మన ప్రియతమ మాస్టర్ మనకు ఎంతో ప్రేమతో ఆశ్రమాన్ని ప్రసాదించినందుకు మనము ధన్యులము.



To download or subscribe to this newsletter, please visit http://www.sahajmarg.org/newsletter/india For feedback, suggestions and news articles please send email to in.newsletter@srcm.org

© 2013 Shri Ram Chandra Mission ("SRCM"). All rights reserved. “Shri Ram Chandra Mission", "Sahaj Marg", “SRCM”, “Constant Remembrance” and the Mission's Emblem are registered Trademarks of Shri Ram Chandra Mission.This Newsletter is intended exclusively for the members of SRCM. The views expressed in the various articles are provided by various volunteers and are not necessarily those of SRCM.